

రత్నగిరి ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా గంటా

ప్రజాశక్తి - శంఖవరం

అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా సీనియర్ అసిస్టెంట్ గంటా విష్ణుకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు విష్ణు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను ఇఒ, ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆయనను దేవస్థానం ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, వైదిక సిబ్బంది, వ్రత పురోహితులు అభినందనలు తెలిపారు.



విష్ణుకుమార్

వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు మృతి

కాకినాడ జిల్లా ఏలేశ్వరం, పెద్దాపురంలో జరిగన రెండు వేర్వేరు ఘటనలో నలుగురు మృతి చెందారు. ఈత సరదా ఇద్దరు యువకులను బలితీసుకోగా, నూకాలమ్మ జాతరకు వెళ్లిన ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు స్నానం చేస్తూ గల్లంతయ్యారు.

- ఈతకు వెళ్లి ఇద్దరు, జాతరలో స్నానమాచరిస్తూ మరో ఇద్దరు మృతి
- మృతుల్లో ఒకరు బాలుడు
- ఏలేశ్వరం, పెద్దాపురంలో ఘటనలు

ప్రజాశక్తి - పెద్దాపురం, ఏలేశ్వరం

ఈత సరదా ఇద్దరు యువకులు ప్రాణాలను బలిగొంది. ఏలేశ్వరం ఎస్ఐ ఎన్.రామలింగేశ్వరరావు తెలిపిన వివరాల మేరకు జగ్గంపేటకు చెందిన ఏడుగురు యువకులు నీలాద్రి జగన్‌కుమార్, దేవర దేవీశ్రీప్రసాద్, కొల్లుబోయిన విజయ్‌కుమార్, పర్రి సునీల్, వైభోగుల నారాయణమూర్తి, దేవర జీవన్‌కుమార్, మొల్లి వీరవెంకటకుమాటర్ బుధవారం ఉదయం తాపీ పనికి వెళ్లారు. పని ముగించుకుని సాయంత్రం ఈత కొట్టేందుకు కిర్లంపూడి మండలం కృష్ణవరం, ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి మధ్యగల ఏలేరు కాలవలో దిగారు. నీటి ప్రవాహం అధికంగా ఉండడంతో ఏడుగురు



బాలుని మృతదేహాన్ని పట్టుకుని రోదిస్తున్న కుటుంబ సభ్యులు

కొట్టుకుపోయారు. వీరిలో నీలాద్రి జగన్‌కుమార్, దేవర దేవీశ్రీప్రసాద్, కొల్లుబోయిన విజయ్‌కుమార్, పర్రి సునీల్, వైభోగుల నారాయణమూర్తి ప్రాణాలతో బయటపడ్డారు. మరో ఇద్దరు జగ్గంపేటకు చెందిన దేవర జీవనకుమార్(19), మొల్లి వీరవెంకటదుర్గాతరుణ్ (19) నదిలో కొట్టుకు పోయారు. సమాచారం తెలుసుకున్న జగ్గంపేట సిఐ వైఆర్‌కె.శ్రీనివాసరావు, కిర్లంపూడి ఎస్ఐ జి.సతీష్, ఏలేశ్వరం ఎస్ఐలు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. గజ ఈతగాళ్లతో కాలువలో గాలింపు చర్యలు చేపట్టారు. పెద్దనాపల్లి వద్ద యువకుల మృతదేహాలను గుర్తించారు. మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఒకే ప్రాంతానికి చెందిన ఇరువురు యువకులు మృతి చెందడంతో జగ్గంపేట యాదవ వీధిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడు తరుణ్ తండ్రి మొల్లి రాంబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

జాతరలో విషాదం

కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం కాండ్రకోటలో మంగళవారం నూకాలమ్మ జాతరలో విషాదం నెలకొంది. కాకినాడ జగన్నాథపురానికి చెందిన కొప్పాడి బాలు కుటుంబం ఈ జాతరకు వచ్చింది. జాతరలో పాల్గొన్న అనంతరం కొప్పాడి బాలు(22),



ఈతకు వెళ్లి మృతి చెందిన యువకులు

పిరమాడి విశాల్(7) ఏలేరు కాలువలో స్నానం చేసేందుకు వెళ్లారు. రాత్రి వరకు వీరు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందరాఉ. మంగళవారం అర్ధరాత్రి వరకు గాలింపు చేపట్టారు. ఎంతకీ ఆచూకీ దొరక్క పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఎస్ఐ వి.మౌనిక పర్యవేక్షణలో బుధవారం ఉదయం కాండ్రకోట ఏలేరు కాలువలో గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. ఉదయం విశాల్ మృతదేహం, మధ్యాహ్నం యువకుడి మృతదేహం లభ్యమయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్టు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు

12వ పిఆర్‌సిని ప్రకటించాలి

-కలెక్టరేట్ వద్ద ధర్నాలో ఫ్యాప్టో డిమాండ్

ప్రజాశక్తి - కాకినాడ

12వ పిఆర్‌సిని ప్రకటించాలని, పెండింగ్ బకాయిలు చెల్లించాలని ఫ్యాప్టో నేతలు డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టరేట్ వద్ద ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఫ్యాప్టో) ఆధ్వర్యంలో ధర్నా, ప్రదర్శన జరిగింది. ఫ్యాప్టో జిల్లా ఛైర్మన్ కె.కాశీవిశ్వనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వంద లాదిగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో ఛైర్మన్ కె.కాశీవిశ్వనాథ్ మాట్లాడుతూ 11వ పిఆర్‌సి గడువు ముగిసి 21 నెలలు గడుస్తున్నా నేటికీ 12వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం వెంటనే 12వ పిఆర్‌సిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. పిఆర్‌సిని ఏర్పాటు చేసి 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని, కరోనా కాలంలో మరణించిన ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఫ్యాప్టో జనరల్ సెక్రటరీ సిహెచ్.సూరిబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో నంబర్ 57 ప్రకారం 2004, సెప్టెంబర్1 కంటే ముందు నియామక నోటిఫికేషన్ ఇచ్చిన డిఎస్‌సి-2003 ఉపాధ్యాయులు, పోలీసులు 11 వేల మందికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 5 డిఎలు ప్రకటిం చాలని కోరారు. జిఒ నెంబర్ 117తో ప్రాథమిక విద్యారంగం నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. యుటిఎఫ్ పూర్వపు రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకర్ వర్మ, ప్రధానోపాధ్యాయుల సంఘం నాయకులు ఎం.కుర్మారావు మట్లాడారు. అనంతరం కలెక్టర్ షాన్ మోహన్‌కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో జిల్లా కోశాధికారి బొజ్జా శరత్, ఛైర్మన్లు తెలిగాని వెంకట్రావు, ఎన్ శ్రీనివాసరావు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.రవిచక్రవర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి కెవివి.నగేష్, జిల్లా కార్యదర్శులు టి.సీతారామయ్య, కె.పెద్దిరాజు, ఎంవి.సాయిరాం, కె.సురేష్‌కుమార్, వివి.రమణ, ఎన్.గోవిందరాజులు, బి.నాగమణి, రామలక్ష్మి, సీతారామరాజు, పివి.సత్యనారాయణ, ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు మోర్త శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి యు.శ్రీను, ఎన్.అర్జున్‌కుమార్, కిరణ్మయి, అశ్విని, ప్రధానోపాధ్యాయులు సంఘం నాయకులు చెవ్వూరి రవి పాల్గొన్నారు.

అవిశ్వాస తీర్మానానికి కౌన్సిలర్ల పట్టు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట మున్సిపల్ ఛైర్‌పర్సన్ మార్పు తథ్యంగా కనిపిస్తోంది. అవిశ్వాస తీర్మాణం కోసం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఉబా జాన్ మోజెస్‌తో పలువురు కౌన్సిలర్లు కలెక్టర్ షాన్‌మోహన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గత కొద్ది నెలలుగా ఛైర్‌పర్సన్ మార్పు అంశంపై చర్చ సాగుతోంది. తాజాగా 22 మంది వైసిపి కౌన్సిలర్లు కలెక్టర్‌ను ప్రత్యేక సమావేశం నిర్వహించాలని కోరారు. కలెక్టర్‌కు అందజేసిన లేఖను మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్యకు వైస్ ఛైర్మన్ ఉబా జాన్



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న కౌన్సిలర్లు

మోసెస్, కౌన్సిలర్లు పాగా సురేష్, ఆవాల లక్ష్మీ నారాయణ, యార్లగడ్డ జగదీశ్, నేతల హరిబాబు, వైసిపి నాయకులు రెడ్నం దొరబాబు అందజేశారు. కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహణపై కలెక్టర్ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని కమిషనర్ శ్రీవిద్య తెలిపారు.

పంట పొలాల్లోకి 'ఆక్వా' నీరు

ప్రజాశక్తి - కరప

కరప శివారు గెస్ట్ హౌస్ వద్ద ఉన్న రొయ్యల చెరువుల్లోని రసాయనాలతో కూడిన వ్యర్థ జలాలను మోటార్లతో పంట పొలాల్లోకి యథేచ్ఛగా వదులుతున్నారని రైతులు పేకేటి గోవిందు, మత్తె భద్రరావు, గీసాల సత్యనారాయణ, మేడిశెట్టి గోవిందు, దేవు కుటుంబం, పేకేటి కృష్ణ, ముద్రగడ బాబ్జి ఆరోపించారు. బుధవారం ఆక్వా చెరువుల నుంచి విడుదల చేస్తున్న వ్యర్థ జలాల ప్రాంతంలో రైతులు ప్రజాశక్తితో మాట్లాడారు. సుమారు 50 ఎకరాల వరి పంట పొలాల్లోకి మోటార్ల సాయంతో ఆక్వా చెరువుల నుంచి వ్యర్థజలాలను వదులుతున్నారని అన్నారు.



మోటార్‌తో వ్యర్థజలాలను విడుదల చేస్తున్న వైనం

రసాయనాలతో కూడిన ఆ జలాలతో తమ పొంట పొలాలు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువుల యజమానులకు ఎన్ని దఫాలు చెప్పినా తీరు మారడం లేదన్నారు. సంబంధిత అధికారులు సత్వరమే స్పందించి ఆక్వా చెరువుల యాజమానులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

5న రెల్లి కుల సంఘం ఆధ్వర్యంలో పాదయాత్ర

ప్రజాశక్తి - పిఠాపురం

ఎస్‌సి వర్గీకరణలో రెల్లి సామాజికవర్గానికి ఒక శాతం రిజర్వేషన్ కల్పించడాన్ని నిరసిస్తూ ఈ నెల 5వ తేదీన పిఠాపురం రెల్లికుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు బుధవారం సంఘం నాయకులు బంగారు రామకృష్ణ, యర్రంశెట్టి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. రెల్లి ఉపకులాలకు కేటాయించిన ఒక శాతం రిజర్వేషన్ ఏమాత్రం సరిపోదన్నారు. 2011 కంటే రెల్లి కులస్తులు గణనీయంగా పెరిగారని, రెల్లి దాని ఉప కులాలు 12 వరకూ ఉన్నాయని, ఇప్పుడు కొత్తగా బుడగ, జంగం కులాన్ని అదనంగా చేర్చారని అన్నారు. తాజా జనాభా ప్రాతిపదికన రెల్లి ఉపకులాలకు రెండు శాతం రిజర్వేషన్ కేటాయించాలని, బేడా బుడ్గా జంగాలను వేరే గ్రూప్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం 5న జరిగే పాదయాత్రలో రెల్లి, దాని ఉప కులాల సభ్యులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

'స్మార్ట్ మీటర్లు మా ఇంటికి వద్దు'

ప్రజాశక్తి - పెద్దాపురం

ఆదానీతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ప్రతి ఇంటికి వేస్తున్న 'స్మార్ట్ మీటర్లు మా ఇంటికి వద్దు' అంటూ సిపిఎం ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. బుధవారం స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో జరిగిన సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి దారపురెడ్డి క్రాంతికుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కరెంటు ఛార్జీలను ఒక్క రూపాయి కూడా పెంచమని చెప్పిన కూటమి పార్టీల నాయకులు అధికారంలోకి వచ్చాక అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. సెకితో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నీలపాల సూరిబాబు, సిరపరపు శ్రీనివాస్, దారపురెడ్డి కృష్ణ, సత్యనారాయణ, రొంగల వీర్రాజు, గడిగట్ల సత్తిబాబు, చింతల సత్యనారాయణ, తాడిశెట్టి గంగాధర్, దుర్గ, భాషా పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు కొమ్ముగాస్తున్న ప్రభుత్వం

ప్రజాశక్తి - కాకినాడ

కార్పొరేట్ కళాశాలలకు కూటమి ప్రభుత్వం కొమ్ము కాస్తుందని ఎస్ఎఫ్ఐ ధ్వజ మెత్తింది. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్ విద్యార్థులకు తరగతులు ప్రారంభించేలా ప్రభుత్వం జిఒ విడుదల చేయడం దారుణమని మండిపడింది. బుధవారం ఎస్ఎఫ్ఐ బృందం నగరంలోని పిఆర్ ఒకేషనల్, ఉమెన్స్ జూనియర్ కళాశాలల్లో సర్వే చేసింది. ఈ సందర్భం గా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు, జిల్లా కమిటీ సభ్యులు విపిన్ కుమార్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ కళాశాలకు అనుకూలంగా ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఇంటర్మీడియట్ కళాశాల ప్రారంభించడం కోసం జిఒ ఇవ్వడం వెనుక కార్పొరేట్ కళాశాలల ప్రయోజనాలు దాగి ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కోసం కాకుండా కార్పొరేట్ కాలేజీల సమ్మర్ క్లాసుల నిర్వహణకు అవకాశం కల్పించేలా ఈ జిఒ ఉందన్నారు. ఈ ఏడాది ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని, ఆ హెచ్చరికలను పక్కన పెట్టి ఎటువంటి సౌకర్యాలు లేకుండా కళాశాల నిర్వహించడం అంటే విద్యార్థుల




విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకుడు సూరిబాబు

ప్రాణాలను గాలికి వదిలేసినట్టే అని విమర్శించారు. దూరప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు ఎండ వేడిమి భారిన పడే అవకాశం ఉందన్నారు. 10వ తరగతి విద్యార్థులకు ఏప్రిల్ ఒకటో తేదీన పరీక్షలు పూర్తయ్యాయని, ఆ పరీక్షల ఫలితాలు రాకుండా ఇంటర్ తరగతులు, అడ్మిషన్ల కోసం ప్రభుత్వం జిఒ విడుదల చేయడం వెనుక ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. నేటి విద్యా వ్యవస్థను మొత్తం ప్రయి వేట్, కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే కూటమి ప్రభుత్వం ఈ జిఒ ఇచ్చిందని విమర్శంచారు. తక్షణమే విద్యా వ్యతిరేక విధానాలను రాష్ట్ర ప్రభుత్వం విడనాడాలని వారు డిమాండ్ చేశారు.

ఆదిత్యలో చదరంగం పోటీలు

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెంలోని ఆదిత్య విశ్వవిద్యాలయంలో ఇంట్రామ్యూరల్ చెస్ టోర్నమెంట్‌ని యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సెలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు, క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎంబి.శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సెలర్ డాక్టర్ ఎస్. రమాశ్రీ, డీన్ ప్రొఫెసర్ వి.సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎన్.రవి, విద్యార్దులు పాల్గొన్నారు.



చందరంగం క్రీడలో తలపడుతున్న విద్యార్థులు

సైన్స్ ప్రయోగాలపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఎసిటి సైన్స్ సెంటర్లో బుధవారం ప్రకాష్ సినర్జీ స్కూల్ 8వ తరగతి విద్యార్థులకు సైన్స్ ప్రయోగాలపై అవగాహన కల్పించారు. సైన్స్ సెంటర్ నిర్వాహకులు బుద్ధా శ్రీనివాస్ విద్యుత్ ప్రవాహం వల్ల కలిగే రసాయన ఫలితం , వాహకాలు బంధకాలను గుర్తించడం, ఎలక్ట్రో ప్లేటింగ్, సింపుల్ ఎలక్ట్రో స్కోప్ తయారీ వంటి అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ పాల్గొన్నారు.



సైన్స్ ప్రయోగాలు చేస్తున్న విద్యార్థులు

నేటి నుంచి ఆన్‌లైన్‌లో పాలిసెట్ శిక్షణ

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెంలోని ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో పాలిసెట్ శిక్షణా తరగతులు గురువారం నుంచి ప్రారంభిస్తున్నట్లు ఆదిత్య యూనివర్సిటీ ప్రో.ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు www.polytechnic.aec.edu.in లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. గతంలో తమతమ ఇంటివద్ద నుంచే శిక్షణ తీసుకుని అత్యుత్తమ ర్యాంక్‌లు సాధించారని ఆయన గుర్తు చేశారు. కళాశాల ప్రిన్సిపల్ ఎన్‌టివివిఎస్.కుమార్ మాట్లాడుతూ మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్ట్‌లపై శిక్షణ ఉంటుందని తెలిపారు. రోజువారీ, వారాంతపు పరీక్షలు నిర్వహించి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తామన్నారు. మరిన్ని వివరాలకు 84890 53404, 95055 18249, 76610 42854 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఒత్తిళ్లకు భయపడాల్సిన పని లేదు

ప్రజాశక్తి - కిర్లంపూడి

అధికార పార్టీ ఒత్తిళ్లకు వైసిపి నాయకులు, కార్యకర్తలు భయపడాల్సిన పని లేదని వైసిపి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. బుధవారం ముద్రగడ నివాసంలో రౌతులపూడి మండలం ఎస్.పైడిపాల గ్రామానికి చెందిన పలువురు వైసిపి కార్యకర్తలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. పైడిపాల గ్రామంలో కొన్ని రోజుల కిందట జరిగిన ఘటనలో తమకు న్యాయం చేయా లని ఆయనను కోరారు. గిరిబాబు మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, గ్రామంలో శాంతియుత



గిరిబాబును కలిసిన వైసిపి కార్యకర్తలు

వాతావరణం ఏర్పడేలా సంయమనం పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి గొల్లు దివాణం, ఎంపిటిసి రాయి ప్రసాద్, గొల్లు వెంకటరమణ, పారేపల్లి శ్రీరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అవాంటెల్‌తో అవగాహనా ఒప్పందం

ప్రజాశక్తి - కాకినాడ

కొలాబొరేటివ్ ప్రోగ్రాం నిర్వహించేందుకు అవాంటెల్ లిమిటెడ్ కంపెనీతో జెఎన్‌టియుకె బుధవారం జెఎన్‌టియుకె విసి కాన్ఫరెన్స్ హాల్లో ఎంఒయు కుదుర్చుకుంది. ఈ కార్యక్రమంలో జెఎన్టియుకె నుంచి ఉపకులపతి ప్రొ సిఎస్ఆర్.ప్రసాద్, రెక్టార్ ప్రొ కెవి.రమణ, ఒఎస్‌డి ప్రొ డి.కోటేశ్వరరావు, యుసిఇకె ప్రిన్సిపల్ ప్రొ ఎన్.మోహనరావు, అవాంటెల్ లిమిటెడ్ కంపెనీ ఛైర్మన్ అండ్ ఎండి డాక్టర్ ఎ.విద్యాసాగర్, వైస్ ప్రెసిడెంట్స్ ఎన్.శ్రీనివాసరావు, పి.శ్రీనివాస్, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ వి. రవీంద్రనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెఎన్‌టియుకె విసి ప్రొ సిఎస్ఆర్.ప్రసాద్, అవాంటెల్ లిమిటెడ్ కంపెనీ ఛైర్మన్ అండ్ ఎండి డాక్టర్



ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న ప్రతినిధులు


ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ అవాంటెల్ లిమిటెడ్ కంపెనీ విశాఖపట్నం, హైదరాబాద్‌లో మూడు దశాబ్దాలుగా పని చేస్తుందన్నారు. భారత రక్షణ సేవలు, అనుబంధ సంస్థలకు ప్రత్యేకమైన ఉత్పత్తులు, డిఫెన్స్ ప్లాట్‌ఫారమ్ కోసం సైనిక ప్రమాణాలతో కూడిన పరికరాల రూపకల్పన చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, యుసిఇకె ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, ఇసిఇ విభాగాధిపతి, మాజీ ఉపకులపతులు, సీనియర్ ప్రొఫెసర్లు, తదితరులు పాల్గొన్నారు.

'ప్రవీణ్ మృతిని రాజకీయం చేయొద్దు'

ప్రజాశక్తి - కాకినాడ

పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిని రాజకీయం చేయొద్దని, త్వరలో అన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మహాసేన రాజేష్ అన్నారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి మిస్టరీగా మారిందన్నారు. ప్రవీణ్ మృతి ప్రమాదవశాత్తు జరిగిందని అనిపిస్తుందన్నారు. ఇదే అవకాశంగా కొందరు రాజకీయ పార్టీల నేతలు రాజకీయ కోణంలో ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రవీణ్ పగడాల మృతిపై మాజీ ఎంపీ హర్షకుమార్, జూపూడి ప్రభాకర్, కెఎ.పాల్ రాజకీయం చేయాలని చూస్తున్నారని విమర్శంచారు. క్రైస్తవ సంఘాలను పక్క దోవ పటిస్తున్నారని ఆరోపించారు. ఎటువంటి అనుమానాస్పద గాయాలు ఏమి లేవని డాక్టర్లు పోస్టుమార్టం నివేదికలో చెప్పడం జరిగిందన్నారు. ప్రతిఒక్కరూ సంయమనం పాటించాలని, పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నారని, త్వరలో దర్యాప్తు నివేదికలు వస్తాయని తెలిపారు.

కార్టూ'నిజం'



ఘనంగా ఫేర్‌వెల్ డే వేడుకలు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని చేబ్రోలు గ్రామంలోని ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన పాలిటెక్నిక్ ఇసిఇ బ్రాంచ్ విద్యార్థులు బుధవారం ఫేర్వెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ బుర్రా అనుబాబు పాల్గొని మాట్లాడారు. మన జీవితం మన చేతిలోనే ఉందన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బుర్రా అనురాధ మాట్లాడుతూ పెరుగుతున్న పోటీ ప్రపంచంలో విద్యార్థులు సమయాన్ని వృధా చేయ



విద్యార్థికి మెమొంటో అందిస్తున్న అనురాధ

కుండా లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ బుర్రా అఖిలేష్, బీటెక్ ప్రిన్సిపల్ డాక్టర్ వి.శ్రీనివాసరావు, డిప్లొమా ప్రిన్సిపల్ డాక్టర్ వైవిఎస్.రాజశేఖర్ పాల్గొన్నారు.

గోల్ కీపర్‌గా రాణించిన ఆదిత్య విద్యార్థి

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ, పిజి కళాశాల బిబిఎ డిజిటల్ మార్కెటింగ్ విద్యార్థి గింజల నవీన్‌కుమార్ ఎపి సూపర్ కప్ 2025 టోర్నమెంటులో గోల్ కీపర్‌గా రాణించినట్లు కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు తెలిపారు. మార్చి 20 నుంచి 27 వరకు అనంతపురంలో జరిగిన ఈ టోర్నమెంటులో గోదావరి ఫుట్‌బాల్ జట్టు విజేతగా నిలిచింది. ఈ జట్టులో గోల్‌కీపర్‌గా నవీన్‌కుమార్ ఉత్తమ ప్రదర్శన చేశాడని అభినందించారు.



క్రీడాకారుడిని అభినందిస్తున్న ఆదిత్య ప్రతినిధులు

నవీన్‌కుమార్‌ను ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ, పిజి కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు, ప్రిన్సిపల్ మహమ్మద్ షాహిద్దీన్, అధ్యాపకులు అభినందించారు.



పేదలకు దుప్పట్లు, బిస్కెట్లు పంపిణీ చేస్తున్న రోహిత్

ఘనంగా దేవస్థానం ఛైర్మన్ పుట్టిన రోజు

ప్రజాశక్తి - శంఖవరం

అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త, ఛైర్మన్ ఐవి.రోహిత్ పుట్టిన రోజు వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. కొండ దిగున ఉన్న ఛైర్మన్ బంగ్లాలో ఐవి రోహిత్‌కు ఇఒ వీర సుబ్బారావు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. దేవస్థానం ఉద్యోగులు, గ్రామస్తులు, అభిమానులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అన్నదానం నిర్వహించారు. శాంతి వర్ధిని మానసిక వికలాంగుల విద్యార్థులకు స్వీట్లు, పండ్లు, భోజనాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిసి అత్తి సత్తిబాబు, గంటా విష్ణు, వీర్ల సూరిబాబు, అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆటిజం దినోత్సవం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో బుధవారం ప్రపంచ ఆటీజం దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం ఎంఎల్.శివజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వికలాంగ బాలలతో కేకు కట్ చేయించారు. ఈ సందర్భంగా బాలలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో భవిత సిబ్బంది దుర్గాప్రసాద్‌రెడ్డి, బి.ఆనందరావు, బాలల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



వికలాంగుల మధ్య కేక్ కట్ చేస్తున్న హెచ్‌ఎం

నేరాలు ఘోరాలు

పురుగు మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-రావులపాలెం

పురుగుల మందు తాగిన వ్యక్తి పరిస్థితి విషమించి మృతి చెందిన సంఘటనపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఎన్.రాము తెలిపారు. ఊబలంకకు చెందిన దామోదర కోటేశ్వరరావు అనారోగ్యం కారణంగా మానసిక స్థితి సరిగా లేనందున ఇంటి వద్ద ఉంటూ బుధవారం పురుగు మందు తాగడంతో స్థానిక ఆసుపత్రిలో చేర్చారు. మెరుగైన వైద్య నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించడగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుమారుడు దామోదర వెంకన్నబాబు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

మాజీ యానిమేటర్‌పై ఫిర్యాదు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మాజీ యానిమేటర్‌పై డ్వాక్రా సంఘాల మహిళలు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు. ఉప్పాడ కొత్త పట్నానికి చెందిన సూరి మల్ల ఆదిలక్ష్మి యానిమేటర్‌గా విధులు నిర్వహించారని, ఆ సమయంలో డ్వాక్రా గ్రూపునకు చెందిన రూ.12 లక్షల సొమ్మును ఆమె స్వాహా చేశారని తెలిపారు. ఇదే విషయాన్ని గ్రామ పెద్దల సమక్షంలో పెట్టగా రూ.8 లక్షలు డ్వాక్రా సంఘానికి ఇచ్చిందని, మిగిలిన రూ.4 లక్షల ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని, తక్షణమే ఆమెపై చర్యలు తీసుకోవాలని స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పలువురు మహిళలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-నల్లజర్ల

నల్లజర్ల నుంచి పోతవరం వెళ్లే రోడ్డులో హైవే బ్రిడ్జి వద్ద మోటార్ సైకిల్‌ను లారీ ఢీకొనడంతో మహిళ తీవ్రంగా గాయపడింది. ఏలూరుకు చెందిన బత్తుల రమణమ్మ ఆమె కుమార్తె మాధవి కలసి బుధవారం స్కూటర్‌పై తూర్పుగోదావరి పసివేదలకు బయలు దేరారు. వారు నల్లజర్ల చేరుకునే సరికి హైవేపై వాహనాలు అధిక స్పీడ్‌తో వెళతాయనే భయంతో పక్కనే ఉన్న సర్వీస్ రోడ్డుకు మరలారు. ఈ సమయంలో పోతవరం నుంచి నల్లజర్ల వెళుతున్న లారీ వేగంగా వచ్చి మాధవి రమణమ్మ వెళుతున్న స్కూటీని ఢీకొట్టింది. స్కూటీ వెనుక కూర్చున్న రమణమ్మ కాలు లారీ చక్రాల కింద పడి నుజ్జునుజ్జు అయింది. వెంటనే ఆమెను 108లో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మురుగు కాల్వలో పడి వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-మామిడికుదురు

ఆదుర్రులోని మురుగు కాల్వలో పడి కామరాజులంకకి చెందిన వృద్ధుడు బిరుదుగంటి నాగేశ్వరరావు(64) స్నానానికి దిగి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకున్నట్టు నగరం ఎస్ఐ చైతన్య కుమార్ బుధవారం తెలిపారు. మృతుని కుమారుడు దుర్గాప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టంకు రాజోలు ఏరియా ఇసుపత్రికి తరలించామన్నారు.

రిలయన్స్ ప్లాంట్‌లో కార్మికుని మృతి

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఎడిబి రోడ్డులోని రిలయన్స్ బయో ఎనర్జీ ప్లాంట్ నిర్మాణంలో పని చేస్తున్న కార్మికుడు బుధవారం మృతి చెందాడు. పిఠాపురం మండలం ఎఫ్‌కె పాలెంకు చెందిన రంగనాథం నాగబాబు (36)తో పాటు పదిమంది కార్మికులు ప్లాంట్ నిర్మాణంలో పని చేస్తున్నారు. బుధవారం నాగబాబు పని చేస్తుండగా ప్రమాదవశాత్తు పై నుంచి కింద పడి మృతి చెందాడు. మృతదేహాన్ని పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డంపింగ్ యార్డ్ స్థల సేకరణపై సమీక్ష

ప్రజాశక్తి - యానాం

యానాం డంపింగ్ యార్డ్ స్థల సేకరణ అంశంపై ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఆర్ఎఒ మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణతో సమీక్షించారు. ప్రజలకు ఇబ్బంది లేని ప్రదేశానికి డంపింగ్ యార్డ్ తరలించాలని సూచించారు.బ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పవర్ గ్రిడ్ వద్ద డంపింగ్ యార్డ్ పెట్టడానికి కుదరదన్నారు. ఈ సమస్య కోర్టు పరిధిలో ఉందని, అయినా రాజకీయంగా తనపై బురద జల్లేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని అన్నారు.

చట్టాలపై పోలీసులకు అవగాహన

ప్రజాశక్తి - యానాం

స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్‌పి రాజశేఖరన్ ఆధ్వర్యంలో కొత్త చట్టాలపై పోలీసులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ మేరకు బుధవారం పుదుచ్చేరి నుండి వచ్చిన రిటైర్డ్ ఎస్పీ కొండా వెంకటేశ్వరరావు కొత్త చట్టాలను పోలీసులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సిఐ,ఎస్ హెచ్ ఓ ఇలంగోవన్, ట్రాఫిక్ ఎస్ఐ శేరు నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను అందజేయాలి

ప్రజాశక్తి - రౌతులపూడి

ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అందజేసేందుకు సిబ్బంది యిఔషి చేయాలని డిఆర్‌డిఎ పీడీ ఆర్.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి డ్వాక్రా మహిళలకు సంబంధించిన ఆర్థిక పరిస్థితులను తెలుసుకుని వారి ఆర్థిక అభివృద్ధిని పెంపొందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జీడిమామిడి సాగు చేస్తున్న రైతు బృందాలతో ఆయన సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమంలో ఎపిడి జిలాని, డిపిఎం కేశవరావు, ఎపిఎం నాగమణి, సిబ్బంది పాల్గొన్నారు.

సీనియర్ అసిస్టెంట్ ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి - పిఠాపురం

గొల్లప్రోలు తహశీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కె.లక్ష్మీకాంతం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక రాజేశ్వరి భవన్‌లో లక్ష్మీకాంతం దంపతులను తహశీల్దార్ కెవివి.సత్యనారాయణ, డిటి సౌజన్య సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ కేదారేశ్వర రావు, విఆర్ఒ సంఘం మండల అధ్యక్షులు శేఖర్, విఆర్ఒలు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు తాగునీటి కష్టాలు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి



వేసవి కాలం ప్రారంభంలోనే ప్రజలు తాగునీటి కష్టాలను ఎదుర్కొంటున్నారు. నాగులపల్లి రక్షిత మంచినీటి పథకం ద్వారా రోజు ఉప్పాడ వాటర్ ట్యాంకులకు నీటిని సరఫరా చేస్తున్నారు. అయితే ఉప్పాడ గాంధీనగర్ 1వ వార్డుకు గత కొన్ని రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయింది. నీరు అందిస్తున్న ఉప్పాడలో ఉన్న పలు గ్రామస్తులకు తాగునీరు అందకపోవడంతో సొమ్ములు వెచ్చించి ఆర్ఒ ప్లాంట్ల నుంచి తాగునీటిని కొనుగోలు చేసుకుంటున్నారు. కొంతమంది బావిలో నీటిని తాగునీటిగా వినియోగించడంతో అనారోగ్యాలకు గురౌతున్నారు. అలాగే ఉప్పాడలో పబ్లిక్ కుళాయిలకు దిమ్మల లేకపోవడంతో గొయ్య కింద నుంచి తాగునీటిని ప్రజలు పట్టుకుంటున్నారు. గోయ్యలో నీరు బురదగా మారడంతో తాగునీరు కలుషితం అవుతోంది. జల మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయిల ద్వారా తాగునీరు అందిస్తామని ప్రభుత్వం చేస్తున్న ఆర్భాటపు ప్రకటనలు ఆచరణలో కన్పించడం లేదనే అభిప్రాయాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

అధిక మోటార్లతో అందని తాగునీరు

ఉప్పాడ పంచాయతీ పరిధిలో ఉన్న గృహాలలో మోటార్ల అధికంగా ఉండడం వల్లన తాగునీరు శివారు ప్రాంతాలకు అందడం లేదు. ఉప్పాడ పంచాయతీ పరిధిలో 1.15 లక్షలు, 2.50 లక్షలు, 40 వేలసామర్థ్యం గల వాటర్ ట్యాంకులు ఉన్నాయి. వీటికి నాగులపల్లి రక్షిత మంచినీటి పథకం ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. అయితే మోటార్లతో తాగునీరుని కొంతమంది అధికంగా వినియోగించుకోవడంతో శివారు ప్రాంతాలైన గాంధీనగర్, నాయకుడుకాలనీ, సూరాడుపేట ప్రాంతాల ప్రజలు తాగునీటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తక్షణమే అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా మోటార్లను తొలగించి శివారు ప్రాంతాలకు తాగునీటిని అందించాలని ప్రజలు కోరుతున్నారు.

శ్మశాన వాటిక అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - తాళ్లరేవు

పెంకే వారి పేటలో శ్మశాన వాటికను రూ.50 లక్షలతో లయన్ కైలాస భూమిగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు క్లబ్ ప్రతినిధులు నడింపల్లి వినోద్, బిళ్లకుర్తి శ్రీనివాసరెడ్డి, పొన్నాడ పేరయ్య రాజు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి బుధవారం స్మశాన వాటికను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్మశానాన్ని చదును చేయడం, ప్రహరీ గోడ, రెండు దహన వాటికలు నిర్మాణం, శివుని విగ్రహం ఏర్పాటు, అంతర్గత రోడ్లు, గార్డెన్ నిర్మాణం, విశ్రాంతి భవనం వంటి పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసినిదేవి శ్మశాన వాటిక అభివృద్ధికి అనుమతులు ఇచ్చారని, ఆయా పనులను గురువారం ఉదయం 7.30 గంటలకు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు. మాజీ సర్పంచ్ రెడ్డి రెడ్డిబాబు, నరేందర్ రెడ్డి, సతీష్ రాజు, సురేష్, నాయకులు టేకుమూడి ఈశ్వరరావు, బొంతు మోహన్ , గంజా సూరిబాబు, రోళ్ళ చక్రవర్తి, మేడిశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.



శ్మశాన వాటికను పరిశీలిస్తున్న లైన్స్ క్లబ్ ప్రతినిధులు



అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

గర్భిణులకు అన్నదానం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం గర్భిణులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. మన పెద్దాపురం ఫేస్‌బుక్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన మన్నూరు ప్రభావతి జ్ఞాపకార్థం ఆమె కుమార్తె కాత్యాయని ఆర్థిక సాయంతో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అడ్మిన్ పెద్దిరెడ్డి నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మీనా, వెంకటలక్ష్మి, నానాజీ, భుజంగరావు, గుమ్మిడి చిన్ని, రాజేష్‌కుమార్, నవీన్ నాని, వట్టికూటి సత్యశ్రీను, లక్ష్మి, జయశ్రీ పాల్గొన్నారు.

నూతన పింఛన్ల అందజేత

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని రాజవరం గ్రామంలో లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన పింఛన్లను ఆ గ్రామ టిడిపి మహిళా అధ్యక్షురాలు లాలం కృష్ణవేణి, టిడిపి నాయకులు చింతకాయల రాజుబాబు బుధవారం అందజేశారు.

నీటి తొట్టె నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - కరప

మండలంలోని గొడ్డటిపాలెంలో నీటి తొట్టెల నిర్మాణానికి సర్పంచ్ గోన అనూష బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో నీటి తొట్టెలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నక్క బ్రహ్మాజీ, మేడిశెట్టి పాపారావు, ఆలమూరు చిన్నారావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

50 ఆస్తి పన్ను వసూలు

ప్రజాశక్తి - సామర్లకోట

మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలకు చెందిన రూ.8.77 కోట్ల ఆస్తిపన్నులో మార్చి 31వ తేదీ నాటికి రూ.4.37 కోట్లను వసూలు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య చెప్పారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రయివేట్ ఆస్తులకు సంబంధించి రూ.5.07 కోట్ల బకాయిలు ఉండగా రూ.3.81 కోట్లు వసూలు చేసినట్లు తెలిపారు.

సిసి కెమెరాలు తప్పనిసరి

ప్రజాశక్తి - కోటనందూరు

చర్చి, మసీదులు, దేవాలయాల వద్ద తప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎస్ఐ టి.రామకృష్ణ అన్నారు. బుధవారం చర్చ్ పాస్టర్లతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల వల్ల, నేరాలు నిరోధించడంలో సిసి కెమెరాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. దేవాలయ కమిటీ సభ్యులు, మసీదు పెద్దలు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

డ్రోన్ పర్యవేక్షణలో గస్తీ

ప్రజాశక్తి - గొల్లప్రోలు

పట్టణంలో డ్రోన్ పర్యవేక్షణలో గస్తీని పోలీసులు ప్రారంభించారు. బుధవారం పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఎస్ఐ ఎన్.రామకృష్ణ తన సిబ్బందితో డ్రోన్ సాయంతో గస్తీ నిర్వహించి పలువురిని అదుపులోకి తీసుకున్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎపిఒ

ప్రజాశక్తి - గండేపల్లి

ఉపాధి హామీ పథకం ఎపిఒగా ఎం.కృష్ణంరాజు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన జగ్గంపేట నుంచి సాధారణ బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎంపిడిఒ నాతి బుజ్జిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

సిపిఎం ఇంటింటా పోస్టర్ ప్రచారం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

మా ఇంటికి స్మార్ట్ మీటర్ వద్దు అంటూ సిపిఎం తలపెట్టిన ఇంటింటా పోస్టర్ ప్రచార కార్యక్రమం ఇంద్రపాలెంలో జరిగింది. బుధవారం అల్లూరి సీతారామరాజు సెంటర్లో సిపిఎం నాయకులు చింతపల్లి అజయ్ కుమార్, చిట్టూరి విజయ్‌కుమార్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి పాలనలో 8 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంపుదల చేసిందన్నారు. ఆ పెంపుదలపై బాదుడే బాదుడు అంటూ ప్రచారం చేసిన టిడిపి, జనసేన పార్టీల అధినేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్ నేడు అధికారంలోకి వచ్చాక ప్రజలపై సర్దుబాటు ఛార్జీల పేరుతో అదే బాదుడును కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. ఆదానితో చేసుకున్న స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని అమలు చేయడం ద్వారా ప్రజలపై మరో పిడుగు వేస్తున్నారన్నారు. స్మార్ట్ మీటర్ల భారం మరింతగా భారం కానుందని, తక్షణమే అదానీతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పెద్దింశెట్టి రామకృష్ణ, టి.రాజా, మంజన్, కిరణ్, త్రిమూర్తులు, రోహిత్, వినుత్, కిరణ్మయి, సత్యవతి, వాసంశెట్టి చంద్రరావు, అంకం సుబ్రహ్మణ్యం, సూర్యం పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

సీనియర్ ఫ్యాకల్టీలుగా ఎంపిడిఒలు నియామకం





ప్రజాశక్తి - సామర్లకోట

విస్తరణ శిక్షణా కేంద్రంలో సీనియర్ ఫ్యాకల్టీలుగా ఇద్దరు ఎంపిడిఒలు బుధవారం బాధ్యతలు స్వీకరించినట్లు విస్తరణ శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ జె.వేణుగోపాల్ తెలిపారు. ఇప్పటి వరకు ఫ్యాకల్టీలుగా పని చేస్తున్న పి.శ్రీనివాసరావు, వి.ప్రసాద్ విశాఖకు బదిలీ అయ్యారు. వారి స్థానంలో పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు ఎంపిడిఒ కె.సుశీల, శంఖవరం ఎంపిడిఒ ఎస్ఎస్.శర్మ బదిలీపై వచ్చినట్లు తెలిపారు.

గర్భిణులు జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి - పిఠాపురం

రోజురోజుకు ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో గర్భిణులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పి.సుజాత అన్నారు. బుధవారం ఆసుపత్రిలో గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమయానికి ఆహారం తీసుకోవాలని, ఎండ వేడిమి ఎక్కువగా ఉన్నందున తగినంత మంచినీరు, లేదా ఇతర సూచింపబడిన పానీయాలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో సాధారణ డెలివరీలు ఎక్కువగా అయ్యే విధంగా సిబ్బంది తమ వంత ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకి 150 నుంచి 180 వరకు డెలివరీలు అవుతున్నాయని, వీటిలో దాదాపు అన్ని సాధారణ డెలివరీలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. 670/2024 in O.S. 244/2017

Between :
దేవవరపు మంగ అండ్ అదర్స్ ...పిటీషనర్స్
మరియు
పడాల నూకరాజు అండ్ అదర్స్ ..రెస్పాండెంట్స్
To రెస్పాండెంట్: 8
పడాల పార్వతి, W/o.(లేట్) లోవకుమార్, వయసు 62 సం॥లు డో.నెం.6-2-137, గృహిణి, హౌస్ ఆఫ్ లింగం సుబ్బారావు, ఇంద్రపాలెం, కాకినాడ-6, కాకినాడ జిల్లా.

పై దావాలో 3వ ప్రతివాది గారు మరణించిన కారణంగా వారికి మీరు వారసులై వున్నందున మిమ్మలను దావాలో చేర్చుటకు దాఖలు చేసిన పిటీషన్ లో శ్రీ కోర్టువారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారి ఆదేశం ప్రకారం మీకు తెలియచేయునది ఏమనగా పై నంబరు గల పిటీషన్ **ది.24-04-2025 తేదీన** వాయిదా అయి వున్నది. కావున ఆ రోజు **ఉదయం గం. 10.30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గాని ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి పై పిటీషన్ లో మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల పై పిటీషన్ మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(ఇది శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం జారీ చేయబడిన నోటీసు)

పి.వి.ఎస్.ఆర్. మూర్తి, అడ్వకేట్
పిఠాపురం. డో.నెం. 4-2-133, కుచివారి వీధి,
ది.01-04-2025 పిఠాపురం. సెల్: 9848006149

మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, కాకినాడ
I.A. No. 692/2023
A.S.S.R. No. 2753/2023

Between:
Peddiredla Prasad and Others
...Petitioner/ Appellants
AND
Dannana Satyadevi
...Respondent

దన్నన సత్యదేవి, భర్త: రమణ, వయస్సు 62 సం॥లు, గృహిణి, డో.నెం. 23-12-35, 3వ వీధి, లలితానగర్, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా ***(వాది)***

పై నెంబరు కేసులో శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను తప్పించుకు తిరుగుచున్నారు. మీ హాజరు నిమిత్తము **ది. 15-4-2025వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. అట్లు హాజరు కానిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

(By Court Order)
A.V.CH.S.S.MURTHY
K.V.BHADRA RAO
K.SRINIVANI
Advocates, Kakinada
Cell: 9440177063

మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 28/2024

Between:
పిల్లా శ్రీనివాసు -వాది
AND
వంగా ధనలక్ష్మి, W/o. రత్నరాజు, 33 సం॥లు, గృహిణి, డో.నెం. 3-33, ఈదరపల్లి, అమలాపురం మండలం, అమలాపురం DMC, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా -ప్రతివాది

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని అందుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది. 11-4-2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయముగా గాని, లేదా మీ ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

బి.మహేశ్వరరావు
మండపేట **ఆర్.లక్ష్మీదేవి**
02-4-2025 అడ్వకేట్స్, మండపేట

మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 57/2021

Between:
కమ్మా వరలక్ష్మి -వాది
AND
మెర్ల రామకృష్ణ అండ్ 2 అదర్స్ -ప్రతివాదులు
మెర్ల రామకృష్ణ, S/o. లేటు నారాయణమూర్తి, C/o. ముత్యాల సత్యనారాయణ, 55 సం॥లు, 1-145, రాయవరం గ్రామం & మండలం, అనపర్తి DMC

పై నెంబరు దావా O.S. No. 57/2021 లో మొదటి ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు, నోటీసులు పంపినానూ మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది. 11-4-2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయముగా గాని, లేదా మీ ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఆర్.లక్ష్మీదేవి
మండపేట **బి.మహేశ్వరరావు**
02-4-2025 అడ్వకేట్స్, మండపేట

గ్రామపంచాయతీ కార్యాలయము, గోగన్నమఠం

మామిడికుదురు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

గోగన్నమఠం-బెండమూర్లలంక జాయింటు రేవు బహిరంగ వేలం ప్రకటన

31-03-2025వ తేదీ ఉదయం గం॥ 11.00లకు గోగన్నమఠం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మరియు గోగన్నమఠం బెండమూర్లలంక జాయింట్ కమిటీ ఛైర్మన్ వారిచే అనగా ది. 04-04-2025 నుండి 31-03-2026 వరకు అనగా ఒక సంవత్సరం కాలమునకు రేవులో రుసుములు వసూలు చేసుకునే హక్కునకు బహిరంగ వేలం వేయబడును. కావున పాటలో పాల్గొనదలచినవారు షరతులకు లోబడి బహిరంగ వేలంలో పాల్గొనవలెను. ఇతర వివరములకు కార్యాలయం పనిచేయు సమయములో వచ్చి తెలుసుకొనవలసినదిగా తెలియజేయడమైనది.

<u>ముఖ్య షరతులు:</u>

1. ధరావత్తు రూ. 50,000/-లు. **2.** మోతుబరి సర్టిఫికెట్ రూ. 5,00,000/-లు (అక్షరాలా ఐదు లక్షల రూపాయలు మాత్రమే) విలువ గల మోతుబరి సర్టిఫికెట్ శ్రీ మండల తహశీల్దార్ వారిచే జారీ చేయబడిన టైటిల్ డీడ్ దాఖలు చేయవలెను. **3.** బోట్ లైసెన్సు మరియు పర్మిషన్ కలిగిన బోట్లు, లైఫ్ జాకెట్లు కలిగియుండవలెను. **4.** హెచ్చు పాటదారుడు పాట మొత్తంనకు 3% స్టాంప్ డ్యూటీ చెల్లించుచూ తన సొంత ఖర్చులతో అగ్రిమెంట్ రిజిష్టరు చేయించి ఇవ్వవలెను. **5.** ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు పాట రద్దుపరిచే అధికారం గ్రామ పంచాయతీ వారికి అధికారం కలదు.

సం/- **పి.వి.యస్.వి.ప్రసాద్**
కార్యదర్శి
గ్రామపంచాయతీ, గోగన్నమఠం

సం/- **శ్రీమతి అల్లు విజయలక్ష్మి**
సర్పంచ్ మరియు ఛైర్మన్
గోగన్నమఠం, బెండమూర్లంక జాయింట్ రేవు కమిటీ

గ్రామపంచాయతి కార్యాలయం - నగరం

మామిడికుదురు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

టెండరు ప్రకటన

<u>రి.క. నెం./2025</u> <u>తేది.01-04-2025</u>

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, నగరం గ్రామపంచాయతీకి 2025-26 సం॥రమునకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా సామాగ్రి సప్లై చేయుటకు సీలు వేసిన టెండర్లు ఈ క్రింది సంతకం చేసిన వారిచే ది. 05-04-2025వ తేదీ శనివారం ఉదయం 10 గంటల వరకు స్వీకరించబడును. అదేరోజు 11 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండర్లకు ధరావత్తులకు ఇతర వివరములకు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరములు	కాలపరిమితి	ధరావత్తు
1	పబ్లిక్ హెల్త్ సామాన్లు, ముగ్గు, బ్లీచింగ్, ఫినాయిల్, సోడియం హైపోక్లోరైడ్ సరఫరా	ది.01-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
2	వీధి లైట్లు విడి భాగములు మరియు కొత్తవి	ది.01-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
3	CPWS విడి భాగములు, RWS కుళాయి విడి భాగములు సరఫరా	ది.01-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
4	స్టేషనరీ సామాన్లు & ఫారములు	ది.01-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
5	కాంట్రాక్టు సిబ్బంది (4 నెం.)	ది.01-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-

<u>షరతులు:</u> *ప్రజారోగ్య సామాగ్రి డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రభుత్వం వారు ఆమోదించిన రేట్లకు లోబడి సరుకు సరఫరా చేయవలెను.*

సం/- **శ్రీమతి జాలెం రమణకుమారి**
సర్పంచ్, గ్రామపంచాయతి, నగరం

సం/- **పి.ఎస్.వి.ప్రసాద్**
పంచాయతి కార్యదర్శి, నగరం గ్రామపంచాయతి

గ్రామపంచాయతి కార్యాలయం - గోగన్నమఠం

మామిడికుదురు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

టెండరు ప్రకటన

<u>రి.క. నెం./2025</u> <u>తేది.01-04-2025</u>

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, గోగన్నమఠం గ్రామపంచాయతీకి 2025-26 సం॥రమునకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా సామాగ్రి సప్లై చేయుటకు సీలు వేసిన టెండర్లు ఈ క్రింది సంతకం చేసిన వారిచే ది. 05-04-2025వ తేదీ శనివారం మధ్యాహ్నం 3 గం॥లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండర్లకు డిపాజిట్ షెడ్యూలులో చూపిన విధముగా రుసుము చెల్లించి టెండరు దాఖలు చేయవలెను.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	2025-26 సం॥రమునకు ముగ్గు, బ్లీచింగ్, ఫినాయిలు మరియు పారిశుద్ధ్య పరికరములు సరఫరా	500/-
2	2025-26 సం॥రమునకు చేతి పైపులు విడి భాగములు, కుళాయి విడిభాగములు సరఫరా RWS/ PCWS సామాగ్రి	500/-
3	2025-26 సం॥రమునకు స్టేషనరీ బుక్స్ & ఫారమ్స్ సరఫరా	500/-
4	2025-26 సం॥రమునకు వీధి లైట్లు కొత్తవి మరియు విడి భాగములు	500/-
5	కాంట్రాక్ట్ సిబ్బంది (4 నెం.)	500/-

<u>నోట్:</u> *గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి బిల్లులు చెల్లింపులు చేయబడును.*

సం/- **శ్రీమతి అల్లు విజయలక్ష్మి సురేష్‌బాబు**
సర్పంచ్, గ్రామపంచాయతి, గోగన్నమఠం

సం/- **పి.ఎస్.వి.ప్రసాద్**
పంచాయతి కార్యదర్శి, గోగన్నమఠం

మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 109/2020

Between:
గుండుమళ్ళ అన్నపూర్ణ -వాది
AND
దండి శ్రీనివాసరావు, S/o. లేటు అప్పారావు, హిందు, 45 సం॥లు, వ్యవసాయం, డో.నెం. 6-241బి, కేశవరం, మండపేట మండలం, ప్రస్తుతం డో.నెం. 18-4-9, ఆయోధ్య రామపురం, సామర్లకోట, కాకినాడ జిల్లా. -ప్రతివాది

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది. 11-4-2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయముగా గాని, లేదా మీ ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఆర్.లక్ష్మీదేవి
మండపేట **బి.మహేశ్వరరావు**
02-4-2025 అడ్వకేట్స్, మండపేట

మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 50/2021

Between:
Gupta Sales Corporation, Rep. by its Prop: వాకచర్ల వీర వెంకట సత్యనారాయణ అండ్ అనదర్ -వాదులు
AND
1. Saravana Electricals, Rep. by its Prop: యర్రంశెట్టి వీర వెంకట వేణుగోపాలకృష్ణ, మెయిన్‌రోడ్, అమలాపురం.

1. యర్రంశెట్టి వీర వెంకట వేణుగోపాలకృష్ణ, Prop of Saravana Electricals, Main Road, Amalapuram అమలాపురం DMC.
-ప్రతివాదులు

పై నెంబరు O.S. 50/2021 దావాలో ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది. 11-4-2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయముగా గాని, లేదా మీ ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఆర్.లక్ష్మీదేవి
మండపేట **బి.మహేశ్వరరావు**
02-4-2025 అడ్వకేట్స్, మండపేట

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కొత్తపేట
E.P. 20/2018, O.S. 117/2012

Between:
పడాల సత్యకళ ***-DHr/ వాదులు***
మరియు
కర్రి సత్యనారాయణరెడ్డి, వగైరా
-JDrs/ ప్రతివాదులు
To:
JDr-5: కర్రి వెంకట శ్రీనివాసరెడ్డి, S/o. అమ్మిరెడ్డి, హిందూ, వయస్సు 41, డో.నెం. 4-167, రావులపాలెం గ్రామం, రావులపాలెం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

<u>నోటీసు</u>

మీకు పై గ్రంథములో ఎన్ని పర్యాయములు నోటీసు పంపినప్పటికీ మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు ఈ పేపరు ద్వారా మీకు నోటీసు అమలుకు ఆర్డరు వేసినారు. కావున మీరు పై కోర్టు వారి ఎదుట **ది. 15-04-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 నిమిషములకు** స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క వాదనను తెలుపుకోవలసినది. లేనియెడల మీకు పరోక్షమున తీర్మానము చేయబడును అని తెలియచేయడమైనది.

T.M.K.SARMA, Advocate
Kothapeta, Cell: 98495 64708

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కొత్తపేట
O.S. 11/2023

Between:
కొవ్వూరి వీర్రెడ్డి, వగైరా **-వాదులు**
మరియు
కొవ్వూరి సుబ్బిరెడ్డి, వగైరా **-ప్రతివాదులు**
To:
D-6: కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, S/o. వెంకటరెడ్డి, వయస్సు 44, హిందు, వ్యాపారం, డో.నెం. 1-73/6, తాతారెడ్డి వీధి, రావులపాలెం గ్రామం, రావులపాలెం మండలం.
D-8: కొవ్వూరి ఈశ్వరరెడ్డి, S/o. సుబ్బిరెడ్డి, వయస్సు 56, హిందు, వ్యాపారం, డో.నెం. 73-7-Q6/2, నారాయణపురం, రాజమహేంద్రవరం.
D-10: సత్తి వరలక్ష్మి, W/o. సత్యనారాయణ రెడ్డి, వయస్సు 50, హిందూ, గృహిణి, అంకాలమ్మ గుడి వద్ద, వై.ఎస్.ఆర్.వీధి, రావులపాలెం గ్రామం, రావులపాలెం మండలం.

<u>నోటీసు</u>

మీకు పై గ్రంథములో ఎన్ని పర్యాయములు సమను పంపినప్పటికీ మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున మీరు పై కోర్టు వారి ఎదుట **ది. 15-04-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 నిమిషములకు** స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క వాదనను తెలుపుకోవలసినది. లేనియెడల మీకు పరోక్షమున తీర్మానము చేయబడును అని తెలియచేయడమైనది.

T.M.K.SARMA, Advocate
Kothapeta, Cell: 98495 64708